## శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (వి &మం.), సిద్దిపేట్ జిల్లా – 502279, తెలంగాణ

### రాష్ట్ర రైతాంగనికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

### 22-01-2026 నుండి 28-01-2026

**ఈవారంతీసుకోవాల్సినజాగ్రత్తలు:**

గతరెండురోజులవాతావరణం:

- గడిచిన **రెండు** రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 29 సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 18 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి

**రాబోము ఐదురోజుల వాతావరణ విశ్లేషణ**

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోము ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చు. పగటి ఉష్ణోగ్రతలు **28** నుండి **29** డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు **16** నుండి **18** డిగ్రీల సెల్సియస్ గా నమోదు కావచ్చు.

వాతావరణఆధారితకూరగాయలసలహాలు:

- శీతాకాలంలో మొక్కలకు కనీసం 5 నుండి 6 గంటల ప్రత్యక్ష సూర్యరష్మి అవసరం. చలి ఎక్కువగా ఉండటం వల్ల సూక్ష్మదాతు లోపాలు ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి సూక్ష్మధాతువైన ఫార్ములా - 4 (5 గ్రాములు) ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలి.

- రాబోయే వేసవి కాలంలో చీడ పీడలను తట్టుకునే హైబ్రిడ్ విత్తనాలు ఎంచుకోవాలి ఎత్తైన నారు మండ్లు 15 సెంటీ మీటర్ల ఎత్తును మరియు 8 నుంచి 10 సెంటీ మీటర్ల వరుసకు వరుస దూరంలో విత్తుకోవాలి. విత్తినబెడ్లను ఎండిన వరిగడ్డితో కప్పిపెట్టి ఎడల త్వరగా మొలకెత్తుతాయి.

- టమాటా, వంకాయ, బెండ, సొరకాయ, బీరకాయ, కాకరకాయ వంటి తీగజాతి కూరగాయలు మరియు ఆకుకూరలు నాటడానికి ఉత్తమ సమయం.

- టమాట, చిక్కుడు, క్యాబేజీ, క్యాలీఫ్లవర్లో పెనుబంక పురుగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు ఫిప్రోనిల్ 5 % ఎస్. సి2 మిల్లీ లీటర్ ఒక లీటర్ నీటికి లేదా ఇమిడాక్లోరోఫిడ్ 0.3 మిల్లీలీటర్పర్లీటర్నీటిని కలిపి పిచికారి చేయాలి.

- తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న చలి తీవ్రత వల్ల ప్రస్తుతం సాగు చేస్తున్న టమాట, వంగ,గోరు చిక్కుడు. తీగజాతి కూరగాయలైనటు వంటి బీరా, కాకర, సోరా, చిక్కుడు కూరగాయలకు బూడిద తెగులు ఎక్కువగా ఆశిస్తూ ఉంటాయి. దీన్ని నివారించడానికి అజోక్సిస్ట్రోబిన్ 1.5 గ్రామ్ ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలి.

- కూరగాయ పంటలలో వచ్చే సర్కోస్పోరా మరియు ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగుళ్ల నివారణకి కార్బెండజం+ మ్యాంకోజబ్@ 1g/l, హెక్సాకొనజల్@1ml/lit పిచికారి చేసుకోవాలి

- బూజు తెగుళ్ళనివారణకు మ్యాంకోజెబ్ + మెటలాక్సిల్ 2 గ్రాములు ఒక లీటర్ నీటిలో లేదా మ్యాంకోజెబ్ 2.5 గ్రామ్ ఒక ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మిరపలో నల్ల తామర పురుగులు (*థ్రిప్స్ పర్విస్పినస్*) పూతకు ఆశించుటకు అనుకూలం. నివారణకు, నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలి. 5 గ్రా. బవేరియాబస్సియానా లేదా1.0మి.లీ. స్పైనటోరియం మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మిరపలో కాయతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.5 మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2 మి.లీ. ఏమామెక్టిన్ బెంజోయేట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- **మిరపకాయ** - కాయ కుళ్ళు నివారణ:పుష్ప దశ మరియు కాయ దశలో మెటిరామ్ 55 + పైరాక్లోస్ట్రోబిన్ 5% WG @ 2 గ్రా/లీటరు లేదా అజాక్సిస్ట్రోబిన్ 23 SC @ 1 మి.లీ/లీటరు లేదా కార్బెండజిమ్ 12% + మాంకోజెబ్ 63% WP @ 2 గ్రా/లీటరు పిచికారీ చేయాలి.

**పండ్లు**

- **మామిడి** - పూత పూర్తిగా విచ్చుకొని, నల్లపూత దశ లేదా గుండు సూది పరిమాణం వచ్చిన తరువాత నీరు అందించడం ప్రారంభించాలి, 4 లేదా 6 డ్రిప్పర్లను కాండానికి 1.5 మీ. దూరంలో ఉంచి రోజుకు 2 గంటల పాటు నీరు అందించాలి. రసం పీల్చే పురుగులు రాకుండా నివారణ చర్యగా వేప నూనె (Neem oil)@ 5 మి.లీ/లీ నీటికి కలిపి పిచికారీ చేయాలి. రసం పీల్చేపురుగులను నియంత్రించడానికి ఇమిడాక్లోప్రిడ్@ 0.3 మి.లీ/లీ. లేదా ఎసిఫేట్@ 1.5 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి. తోటలో సమర్థవంతమైన పరాగ సంపర్కం మరియు పిందెలు కట్టడం కోసం ఎకరాకు 2 తేనెటీగల పెట్టెలను ఏర్పాటుచేయాలి.

- **జామ** - టీ దోమ మరియు కాంకర్యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 2 గ్రా/లీ చొప్పున పిచికారీచేయాలి.

- **నిమ్మ** - సిట్రస్ క్యాంకర్ లక్షణాలు కనబడితే, రోగ గ్రస్తమైన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి.అనంతరం కాపర్ ఆక్సీక్లోరైడ్ 50 WP @ 30 గ్రా + స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా / 10 లీటర్ల నీటికి పిచికారీచేయాలి.

- **స్వీట్ ఆరెంజ్** - మంగు ముందస్తు నివారణకు పిందె కట్టినదశలో సల్ఫర్ (3 గ్రా/లీటర్) లేదా ఓమైట్ (2 మి.లీ/లీటర్) లేదా డైకోఫాల్ (5 మి.లీ/లీటర్) లేదా ఫాసలోన్ (3 మి.లీ/లీటర్) పిచికారీ చేయాలి.

## ద్రాక్ష

- ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నందున బూడిద తెగులు కనిపించే అవకాశం ఉంది, వ్యాధి లక్షణాలు కనిపిస్తే 1 మి.లీ/లీ హెక్సాకోనాజోల్ లేదా డైఫెనోకోనాజోల్ కలిపి పిచికారీచేయాలి.
- తోటల్లో మీలీబగ్ దాడి మోస్తరుగా ఉండవచ్చు. అవసరమైతే మొక్కలపై స్పాట్ అప్లికేషన్‌గా బుప్రోఫెజిన్ 25 SC @ 1.25 మి.లీ + *మెటార్హిజియంఅనిసోప్లియే*3 మి.లీ/లీనీరుతోప్లాంట్‌వాష్‌చేయాలి.

## ఔషధ మరియు సుగంధమొక్కల

- **పసుపు** - పసుపు ఆకులు పసుపు రంగుకు మారడం ఒకవైపుకు వాలిపోవడం, రోజు లక్షణాలను గమనించి కోత మొదలు పెట్టాలి.నేల పై భాగాలను పొలానికి దగ్గరగా కత్తిరించాలి. కోతకు 1 లేదా 2 రోజుల ముందు తేలికపాటి నీటిపారుదలఇవ్వాలి. పసుపును కోసిన తర్వాత పసుపు దుంపలకు అంటి ఉన్నమట్టిని తొలగించి శుభ్రపరచాలి. పంట కోత సమయంలో కొమ్ములకు ఏవిధమైన దెబ్బతగలకుండా జాగ్రత్తపడాలి. శుభ్రపరచిన తల్లి, పిల్ల దుంపలను వేరు చేయాలి. వీటితో పాటు దుంప మచ్చు/కుళ్ళు ఆశించిన దుంపలు, కొమ్ములు కూడా వేరు చేయాలి. తవ్విన 2-3 రోజుల్లోపల ఉడికించాలి. దీనివల్ల మంచి నాణ్యతతో పాటు రికవరీ అధికంగా ఉంటుంది. ఆలస్యంగా ఉడకబెట్టడం వల్ల రికవరీతో పాటు నాణ్యత తగ్గుతుంది. ఉడకబెట్టేటప్పుడు దుంపలను, కొమ్ములను వేరుగా ఉడకబెట్టాలి.

- **అలోవెరా** - ఉన్నపంట – నేలలో తేమ తక్కువగా ఉన్నచో తేలిక పాటి నీటి పారుదల చేయాలి; కలుపు మొక్కలు మరియు ఎండిన ఆకులను తొలగించాలి.
- **అశ్వగంధ** - ఎండబెట్టిన వేర్లముక్కలను పొడి, గాలి బాగా ప్రసరించే ప్రదేశంలో సక్రమంగా నిల్వచేయాలి; వేర్లగ్రేడింగ్ చేయవచ్చు.
- **కల్మేఘ్ (నేలవేము)** - ఉన్నపంట – తేలిక పాటి కలుపు తీయడం వంటి అంతర సాగు పనులు చేయాలి.
- **లెమన్‌గ్రాస్**- క్రమం తప్పకుండా నీటిపారుదల కొనసాగించాలి; ఎండిన ఆకులను తొలగించాలి; రాబోయే కోతకు సిద్ధం చేయాలి.

- **జెరానియం** - ఉన్నపంట – అర్ధనీడ (సామీషేడ్) పరిస్థితులు కల్పించాలి; తేలికపాటి నీటిపారుదలచేయాలి; కీటకాలు మరియు రోగాల పై గమనించాలి.
- **మింట్** - ఉన్నపంట – క్రమం తప్పకుండా నీటిపారుదల చేయాలి; కలుపు మొక్కలను తొలగించాలి; శాకీయవృద్ధిని ప్రోత్సహించాలి.
- **తులసి (బేసిల్)** - మొలకెత్తిన తరువాత మొక్కల వృద్ధిని గమనించాలి; అవసరమైతే మొక్కలను మొక్కల మధ్య అంతరం పెంచడం/ మొక్కలను తొలగించడం (థిన్నింగ్) సందర్భాన్నిబట్టి; తేలిక పాటి నీటిపారుదల మరియు కలుపుని యంత్రణ చేయాలి.

- **ఆయిల్ పామ్**- ఎదిగిన ఆయిల్పామ్తోటల్లో తగిన మట్టి తేమను కాపాడేందుకు ప్రతి రోజూ ఒక్కో మొక్కకు సుమారు 160 లీటర్ల నీరు అందిస్తూ క్రమ బద్ధమైన సేద్యం నిర్వహించాలి. మొక్క పాదుల శుభ్రత, తేలిక పాటి నేల కలుపు మరియు కలుపు నియంత్రణను చేతితో చేయాలి లేదా అవసరమైతే గ్లుఫోసినేట్ అమోనియా లేదా పారాక్వాట్ @ 2.5 మి.లీ./లీటరు నీరుతో పాదుల్లో మాత్రమే పిచికారీ చేయాలి; ఆకు పచ్చ భాగాలకు మందు తగలకుండా జాగ్రత్త వహించాలి. ఎదిగిన తోటల్లో ప్రతి నెలా ఒక ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీలడి.ఏ.పి., 5 కేజీల మ్యూరేట్ఆఫ్పొటాష్ను బిందు/తుంపర సేద్య ద్వారా అందిస్తూ ఫర్టిగేషన్ కొనసాగించాలి. తేమ నిలుపు దల కోసం అందుబాటులో ఉన్నసేంద్రీయ అవశేషాలతో మొక్కపాదుల్లో మల్చింగ్ బలోపేతం చేయాలి. తెగుళ్లు మరియు పోషక లోపాల కోసం మొక్కలను క్రమం తప్పకుండా పరిశీలించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి. పండిన గెలలను నిర్ణీత వ్యవధుల్లో కోయడం కొనసాగిస్తూ మొత్తం తోటలో శుభ్రత మరియు పరిశుభ్రత పాటించాలి.

పూలు

- **చందిని/Annual Chrysanthemum**- పూల కోతకు ఒకరోజు ముందు పలుచటి నీటి తడులు ఇవ్వడం వలన పూల నిల్వకాలం పెరగడంతో పాటు పూలు ఎక్కువ బరువు తూగుతాయి. పూత దశలో సూక్ష్మధాతుమల పిచికారి @4 ml/l చేయాలి.
- **గ్లాడియోలస్**- గ్లాడియోలస్ పూల బరువుకి మొక్క ఒరిగి పోకుండా మొక్క మొదళ్లలో మట్టిని ఎగదోసి మరియు కర్రతో ఊత మందించాలి. పూత దశలో సూక్ష్మధాతుమల పిచికారి @4 ml/l చేయాలి.

- **మల్లె-** మల్లెలో కొమ్మ కత్తిరింపులు తర్వాత కొత్త ఆకు చిగురించే దశలో రసం పీల్చేపురుగులు ఆశించకుండా ముందస్తు జాగ్రత్తగా లీటర్ నీటికిగాను, 5 మిల్లీలీటర్ 1% వేప నూనెను చేర్చి పిచికారి చేయాలి.